అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్రిందటి)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతది)	
గండేరా (వెయ్యి)	31,500
గడుగు (వెయ్యి)	29,000
కురిడీ కొబ్బరి (కొత్తది)	
గండేరా (వెయ్యి)	29,500
గడుగు (వెయ్యి)	27,000
పీలికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	19,000 – 20,000
కొత్త (వచ్చి)కాయ (వెయ్యి)	19,000 – 20,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	6,000
కిలో	400

వేషం కట్టు... జోలె పట్టు

వంచె కట్టి.. మునిలావాడిగా కర్ర చేతబట్టి.. పాలిసేరా లాభీ ఎక్కుపెట్టి.. నిద్దికాయిలా వేషం కట్టి.. ఇలా ఒకటిబిటి వివిధ వేషధారణతో ఆ ఊరిలో నందనే నందడి. కుటేరులైనా, సామాన్యులైనా ఇలా వేషం కట్టి.. జోలె పట్టడం ఇక్కడ సంప్రదాయం. రెండేళ్లకు ఒకసారి జరిగే కొమ్మవరం సత్తెమ్మ తల్లి జాతరలో అమ్మవారికి భక్తులు ఇలా మొక్కు తీర్చుకుంటారు. ఇందులో భాగంగా ముందుగా వివిధ వేషధారణలో భిక్షాటన చేయడం ఆచారంగా వస్తోంది. శనివారం నుంచి ఈ జాతర జరగనుంది. ఆ విశేషాలు తెలుసుకుందాం రండి.



విచిత్ర వేషధారణలో స్థానికులు (ఫైల్)



పెద్దవాడిగా వేషం వేసిన వ్యాసాని (ఫైల్)



కొమ్మవరంలో కొలువైన సత్తెమ్మ తల్లి

- కొమ్మవరం సత్తెమ్మ జాతరలో వింత ఆచారం
- మొక్కు చెల్లించడానికి విచిత్ర వేషధారణతో భిక్షాటన
- నేటి నుంచి వచ్చే నెల 2 వరకూ నంబరాలు

అనపర్తి: రాష్ట్రంలోనే తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొమ్మవరం సత్తెమ్మ తల్లి జాతరకు ప్రత్యేకత ఉంది. ఉత్సవాలు శనివారం నుంచి మూడు రోజులు జరగనున్నాయి. ఇక్కడి వింత ఆచారం ఉంది. ఎంతటి వారైనా వేషం కట్టి, జోలె పట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకోవడం ఆనవితగా వస్తోంది. సుమారు రెండొందల ఏళ్ల నుంచి ఈ జాతరను నిర్ధహిస్తున్నట్లు పెద్దలు చెబుతున్నారు. కట్ట వారి ఆదుపుచగా పేరొందిన అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి జాతర జరుగుతోంది. ఈ నెల 31వ తేదీ శనివారం నుంచి ప్రారంభమయ్యే జాతర వచ్చే నెల 2వ తేదీ వరకూ నిర్ధహిస్తారు. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులంతా ముప్పటికే సొంతూరికి చేరుకున్నారు.

కొమ్మవరంలో మూడు రోజులపాటు జాతర మహోత్సవాలు జరుగుతాయి. తొలిరోజు శనివారం కట్టిన కుండ నెత్తిన ధరిస్తే సంతాన లేని మహిళలకు సంతాన కలుగుతుందని నమ్మకం. దీనికోసం చాలామంది మహిళలు వస్తుంటారు. రెండో రోజు ఆదివారం గ్రామ దేవత సత్తెమ్మ తల్లిని నగారేవతగా ఉంచని పుర్రలో పాలు పోసి పూజిస్తారు. అనంతరం గ్రామ దేవత సత్తెమ్మ తల్లిని దర్శించే కొలిచే పూజారులను ఆలయంలోకి ప్రవేశించకుండా భక్తులు అడ్డుకుని పత్తంలో కొట్టించుకుని మొక్కు తీర్చుకుంటారు. వచ్చే నెల 2వ దివర రోజు సాయాన్నుకైనా, కుబేరుడైనా సరే మొక్కు తీర్చాల్సిందే తోరి పట్టే భిక్షాటన చేయాల్సిందే. పిల్లలు లేని దంపతులు, వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపారులు, పంటలు బాగా పండాలని రైతులు అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆచారం . రకరకాల వేషధారణలతో మొక్కులు తీర్చుకునే భక్తులు, ఈ జాతరను వీక్షించడానికి తరలివచ్చే ప్రజలతో కొమ్మవరం గ్రామం అంతా మూడు రోజులూ సందడితో నిండిపోతుంది.

భిక్షాటన చేసి..

అమ్మవారి జాతరలో చివరి రోజు కీలకమైంది. తార తమ్మాలు లేకుండా రకరకాల వేషధారణలతో భిక్షాటన చేసి వచ్చే నగదు, దియ్యాల్ని అమ్మవారికి సమర్పించుకుంటారు. ఈ జాతరలో ప్రముఖ సినిమా వేషధారణలు చూపర్లను ఆకట్టుకుంటాయి. ఆనేక మంది ప్రముఖులు, రాజకీయ నేతలు వచ్చి వేడుకలను తిలకిస్తుంటారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా..



కట్ట వారి ఆదుపుచగా పూజ లందుకుంటున్న కొమ్మవరం సత్తెమ్మ తల్లి జాతర రెండేళ్లకు ఒకసారి కొమ్మవరం సత్తెమ్మ తల్లి జాతర ఎంతటి వారైనా భిక్షాటన చేసి మొక్కు తీర్చుకునే సంప్రదాయం కొమ్మవరం సత్తెమ్మ అమ్మవారి ఆలయం వద్ద కనిపిస్తుంది. -కట్ట బుల్లెమోహనరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు, కొమ్మవరం

రెండేళ్లకు ఒకసారి..



కోరిన కోర్కెలు తీర్చే కుంచల్లి కొమ్మవరం సత్తెమ్మ తల్లి. అమ్మవారి జాతర మహోత్సవాలకు పుట్టి, వ్యాపారాల రీత్యా సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులు సైతం రెండేళ్లకు ఒకసారి తప్పకుండా. అమ్మవారి సంబరాలకు తప్పనిసరిగా వచ్చి వేషధారణ చేసి భిక్షాటన చేసి మొక్కు తీర్చుకుంటాం. -గొలుగూరి దుర్గారెడ్డి, భక్తుడు, కొమ్మవరం

TRIUMPH

NOW HIRING

For its showroom at Rajahmundry

FOR THE RIDE

Sales Manager (1)
Experience in high-end motorcycle business

Sales Executive (3)
Experience in high-end motorcycle business

Works Manager (1)
Diploma/B.Tech with automobile experience

Technicians (2)
Minimum experience in relevant field.

Washing (1)
Minimum experience in relevant field.

WALK-IN INTERVIEW on 2nd February 2026

Send your resume to rragm@varuntriumph.com, gm.vsp@varuntriumph.com, ba01.hr2@varungroup.com

TRIUMPH RAJAHMUNDRY

Opp: Rythubazar, VL Puram, Rehmath Nagar Colony, Rajamahendravaram, Andhra Pradesh-533 101

73375 72424, 73375 42424, 70757 13130

7న నవోదయ ప్రవేశ పరీక్షలు

పెద్దాపురం (సామర్లకోట): పెద్దాపురం జవహర్ నవోదయలో 9, 11వ తరగతిలో ప్రవేశానికి వచ్చే నెల 7న పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు, కాకినాడ జిల్లాలో ఏడు కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. 9వ తరగతికి 717 మంది, 11వ తరగతికి 962 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆమె తెలిపారు. ఫిబ్రవరి 7న ఉదయం 11.30 గంటల నుంచి 1.30 వరకూ పరీక్షలు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌ను నవోదయ.జీఓ.ఐ.ఎన్ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు సమస్యలు, సందేహాలకు ఫోన్ 76763 74696, 88707 44856, 97042 48269 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

కొనసాగిన ఏసీబీ తనిఖీలు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ కిశోర్‌కుమార్



రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు

కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజూ పరిశోధన

కడియం: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజు శుక్రవారం కూడా ఏసీబీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. ఏసీబీ డీఎస్పీ ఎం.కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ తనిఖీలు నిర్వహించారు. గురువారం సబ్ రిజిస్ట్రార్ ఎస్వీ లక్ష్మి టేబుల్‌లో రూ.79 వేలు, సబ్‌మంలోని డాక్యుమెంట్ రైటర్ల వద్ద రూ. 1,03,210 స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. రాత్రి 8.30 గంటలకు వచ్చిన ఏసీబీ అధికారులు కార్యాలయాన్ని తమ ఆధుపులోకి తీసుకుని పొద్దుపోయే వరకూ తనిఖీలు చేశారు. తిరిగి శుక్రవారం ఉదయం రిజిస్ట్రేషన్ శాఖ ఐజీతో సహా, ఇద్దరు సిబ్బంది కార్యాలయానికి వచ్చి గత కొన్ని రోజులుగా రిజిస్ట్రర్ అయిన డాక్యుమెంట్లను పరిశీలించారు. త్వరలో ఛీఆర్‌ఓ పదోన్నతి పొందనున్న ఎస్వీ లక్ష్మిపై ఏసీబీ తనిఖీలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

రూ.2.62 కోట్లకు గండి

కడియం సబ్ రిజిస్ట్రార్ (ఎస్‌ఆర్‌ఓ) ఎస్వీ లక్ష్మి కారణంగా రూ. 2.62 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని రాజమహేంద్రవరం ఏసీబీ డీఎస్పీ కిశోర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కూడా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో తమ సిబ్బంది ఇంతో కలసి తనిఖీలు కొనసాగించామని అన్నారు. తక్కువ వాల్యూతో డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయడం కారణంగా ప్రభుత్వానికి రూ.2.62 కోట్ల నష్టం వచ్చిందని ఈ తనిఖీల్లో గుర్తించామని ఆయన తెలిపారు. అలాగే జనవరి 28, 29వ తేదీల్లో మొత్తం 144 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా, ఇందులో 107 డాక్యుమెంట్లు సంబంధిత క్షేత్రాలకు ఖరారుచేసిన నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌ఆర్‌ఓ దగ్గరే ఉంచుకున్నారన్నారని. 2025లో మొత్తం 911 డాక్యుమెంట్లు రిజిస్ట్రర్ కాగా, వీటికి సహాస్ట్రింగ్ డాక్యుమెంట్లు సక్రమంగా లేవన్నారు. గతంలో ఆమె పనిచేసిన చోట్ల కూడా తక్కువ విలువ కారణంగా ప్రభుత్వాన్నికి రూ.95 లక్షల నష్టం కలిగించినట్లు కూడా తమ విచారణలో వెల్లడైందని ఏసీబీ వెల్లడించారు. ఇంకా విచారణ కొన సాగుతోందని, పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామన్నారు. కాగా శుక్రవారం రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. దీంతో నుంచి స్టేడమెంటు రికార్డు చేసుకున్నారు. అలాగే రెండు రోజులుగా ఆధీనిన రిజిస్ట్రేషన్ల సంబంధించిన కక్షిదారులను కూడా పిలిపించి, వారి నుంచి కూడా ఏసీబీ అధికారులు వివరాలు ఆరా తీశారు. కాగా కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీల విషయం తెలుసుకుని పలువురు బాధితులు ఆకుడికి చేరుకుని తమ ఫిర్యాదులను అధికారులకు వివరించడం గమనార్హం.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



పాతాల ఆకాష్ (ఫైల్)

సామర్లకోట: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గురువారం రాత్రి సమయంలో తన స్నేహితుడి మోటారు సైకిల్‌పై వెనుక కూర్చుని వస్తున్న సామర్లకోట బలుసులపేటకు చెందిన పాతాల ఆకాష్ (21) ప్రమాదవశాత్తూ కింద పడ్డాడు. గమనిస్తే అన్నవరపు రావు అన్నపై వచ్చి దున్న ట్రైనర్ పడిపోవడంతో బలమైన గాయాలు అయ్యాయి. అతన్ని స్థానిక సామాజక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. దాంతో బలుసులపేటలో విషాదం నెలకొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD LOANS

■ తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఎక్కువ లోన్స్ లేదా అదే రోజు ధరలో కొనుగోలు. ఫోన్ : 88850 29369 [SCA26011549]

Wanted

WANTED

■ ప్రముఖ విద్యాసంస్థ కాకినాడ కాంచీనగర్‌లో నర్సరీ నుండి 10వ క్లాస్ వరకు అన్ని సబ్జక్ట్స్ బోధించుటకు టీచర్లు & అయాలు కావలెను. ఫోన్ : 95026 35557 [R-116]

■ కళ్యాణ్‌పై కాట్. VIP ఇంట్లో పెద్దలకళ్ల మనుషులకోసం ప్రీతు/పురుషుల ఉచిత, నమ్మకం. వివరాలకు RMR&TMRJC సంప్రదించండి. జి.వి.వి.రెడ్డి-40వేలు,ప్రీమంగా-జీవనం.Hyd. 8317512135 [HA-987]

నమో నారసింహాయ..



తగల వాహనంపై స్వామివారికి ప్రాయోత్సవం

- అంతర్వేదిలో కొనసాగిన కల్యాణోత్సవాలు
- స్వామివారికి అనుపర్యత్న మహోనివేదన



లక్ష్మీనృసింహస్వామికి నివేదించిన అన్నప్రసాదం

నఖివేదిపల్లి: అంతర్వేది లక్ష్మీనారసింహస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం ద్వారాల రోజున స్వామివారికి అన్నవర్యత మహానివేదనను అలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. పళ్లెపు గోదావరి జిల్లా పాలమూరు వారి నుంచి దిర్యాహకులు అచ్చిన బియ్యంతో అన్నం ఏడి, రాత్రి 7 గంటలకు స్వామివారి మూలవిరాట్ ఎదురుగా ఉన్న మండపంలో అర్చకులు అన్నం వర్యతంగా పోశారు. మన్ను, పులుసు, రెండు రకాల కూరలు, పెరుగు, నెయ్యి, బూరెలతో స్వామివారికి ప్రధాన అర్చకుడు పాణిగహిళ్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో స్వానాదార్చ పిండమూరి రామకరంగారావు దుర్గుల, వేదపండితుడు చింతా వెంకటరావ్లి, అర్చక స్వాములు మహా నివేదన సమర్పించారు. ఈ సంద్రర్భంగా స్వామివారికి విశేష పూజలు చేశారు. అన్నవర్యతంలోని కొంత భాగాన్ని భక్తులందరికీ ప్రసాదంగా పంచారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎంతకీనపిల్లి ప్రసాద్, ఆలయ పాండర్ స్వామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమార రామ గోపాలరాజా బుచిపర్తి, ఉత్సవ సేవా కమిటీ చైర్మన్ దెందుకూరి రాంబాబురాజు, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గజ, పొన్న వాహనాలపై గ్రామోత్సవం

సాయంత్రం 4 గంటలకు గజ వాహనంపై, రాత్రి 8 గంటలకు పొన్న వాహనంపై శ్రీస్వామివారికి గ్రామోత్సవాలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. తొలుత అలయం వద్ద నుంచి పల్లకీలో స్వామి, అమ్మవార్లను అలంకార మండపానికి తోర్మాన వద్దాల. మండపంలో స్వామివారిని పూలతో అలంకరించి విశేష పూజలు చేశారు. వాహనాల వద్ద ప్రముఖులు, అర్చకులు కొబ్బరి కాయలు కొట్టిన అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ నుంచి ఆలయ ప్రాకారంలోని పూలతో అలంకరించిన నిదివి దన నిమిత్తం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ భక్తులకు దర్శనాన్ని నిలిపివేశారు. తిరిగి రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాకారంలోని పూలతో అలంకరించిన నిదివి దన నిమిత్తం రాత్రి 10.30 గంటల నుంచి 12.00 గంటల వరకూ భక్తులకు దర్శనాన్ని నిలిపివేశారు. తిరిగి రాత్రి 12.00 గంటల నుంచి 5.30 గంటల వరకూ సుప్రభాతసేవ, తిరుమాధారన, స్వామివారి అలంకరణ, బాలభోగం, అనంతరం సాధారణ, ప్రత్యేక దర్శనాలు ఉంటాయి. సాయంత్రం 4 గంటలకు రాజాధిరాజా వాహనంపై, రాత్రి 7 గంటలకు అశ్వవాహనంపై శ్రీస్వామివారి గ్రామోత్సవాలను నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు సదస్సం, రాత్రి 8 గంటలకు 16 స్తంభాల మండపం వద్ద రోర సంవాదం మట్టుం జరుపుతారు.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

APPENDIX-IV-A (రూల్ 6(2) & 8(6) చూడండి)

సెక్యూరిటీ ఆసక్తి (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనల దృష్టిలో పెట్టుకుని సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు తెలియజేయు ప్రకటన

ఇందుమూలముగా యావత్తు ప్రజలకును తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన బ్యాంకు/తనఖా దారుల వద్ద తనఖా పరచబడిన/ఛార్జు చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తులు/ఆస్తులు బహిరంగ వేలం/టెండర్ ద్వారా/ ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకము జరుపబడును. ఈ ఆస్తులు/ఆస్తులు ఎటువంటి భారములు లేకుండ